# ఇంటి పార్టీ కావాలా..? ఢిల్లీ పార్టీలు కావాలా..?

- ప్రజలు నిర్ణయించుకోవాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం



సుల్తానాబాద్ : ప్లంబర్ యూనియన్ నాయకుడికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్17: 'బీజేపీకి ఓటేస్తే కేంద్ర పెద్దలే అధికారం చలాయిస్తారు..కానీ ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల చెంతనే పాలన ఉంటుంది. ఢిల్లీ పార్టీలు కావాలా? ఇంటి పార్టీ కావాలా?' ప్రజలు తేల్చుకోవాలని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో సుల్తానాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ గణపతి ప్లంబర్స్ యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి దాసరి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడారు. స్వపరిపాలనలోనే పెద్దపల్లికి తగిన ప్రాధాన్యం దక్కిందన్నారు. హరితహారం, స్వచ్ఛతలో పెద్దపల్లి పేరు ప్రపంచ వ్యాప్తంగా వినిపించిందని గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బల్దియా చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, పట్టణాధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు బోయిని రాజ మల్లయ్య, దీకొండ భూమేశ్, తిప్పారపు దయాకర్, పోచమల్లు ,ఆరెపల్లి రాకేశ్, ఆరెపల్లి సరేశ్, కాళిచరణ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌లోకి వచ్చింది వీరే..**

సుల్తానాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ గణపతి ప్లంబర్స యూనియన్ నాయకులు గడ్డం మారుతి, పులి పాక సురేశ్, గడ్డం శ్రీనివాస్, కల్లేపల్లి అనిల్, మహంకాళి సతీశ్, దాడి శ్రీనివాస్, గడ్డం దామోదర్, పులి పాక సురేశ్, బోస్, ఆసిఫ్, హన్మంత్, సాయి, గడ్డం వెంకటేశ్, గణేశ్, గడ్డం నాగబాబు, చింతల శ్రీనివాస్, గడ్డం ప్రసాద్, పల్లె నరేశ్, వీరస్వామి, శ్రీకాంత్, మధుకర్, ప్రేమ్, ప్రశాంత్, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాంకీ ప్రసాద్, విష్ణు, చంద్రమౌళి, చందు ఉన్నారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నేత నల్ల మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో జూలపల్లి మండలం చీమలపేటకు చెందిన ముదిరాజ్ యూత్ సభ్యులు కల్వల కుమారస్వామి, రానవేణి శ్రీకాంత్, ఉత్తర్ల అంజి, రాజ్ కుమార్, తీగల దినేశ్, యాదగిరి అనిల్, సామంతుల విజయ్, తేలుకుంట రాజు, రానవేణి సంపత్, శ్రీనివాస్, ముత్యాల చందు, పెద్దపల్లి సంపత్, యాదగిరి సంజీవరాజ్, ముత్యాల అజయ్, సంజీవ్, వరుణ్ తేజ్, యాదగిరి రాంచరణ్, కల్వల అజయ్, రానవేణి శ్రీనివాస్, వెంకట్రావుపల్లికి చెందిన కనుకుంట్ల కుమార్, సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామానికి చెందిన ముత్యం శ్రీనివాస్, గొల్లపల్లి గ్రామానికి చెందిన పప్పు తిరుపతి, కొత్తూరి సంపత్, కొత్తూరి కొమురయ్య, కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన నీలం స్వరూప, పందుల పద్మ, దాసరి కోమల, చిక్కుల అనసూర్య, నీలం కావ్య, మారం ప్రమీల, నీలం సందీప్, చిక్కుల శ్రీకాంత్, పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన మల్లేష్, మెట్టు లింగయ్య, ఓదెల మండలం కేంద్రానికి చెందిన రాంనేని శ్రీకాంత్, రూప్‌నారాయణపేట గ్రామానికి చెందిన గజ్జెల్లి సతీశ్ పార్టీలో చేరారు.

**బీఆర్ఎస్‌లోకి ఒడ్డెర కులస్తులు**

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒడ్డెర కులస్తులు శివరాత్రి వీరన్న, బండారి వెంకన్న, వేముల శ్రీనివాస్ పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇక్కడ వొల్లెపు బాలకృష్ణ, బత్తుల రామకృష్ణ, వొల్లెపు భూపతి ఉన్నారు

# మంత్రి కొప్పుల గెలుపు కోసం..

- నందిమేడారం అమరేశ్వరాలయంలో పూజలు



ధర్మారం: నంది మేడారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,నవంబర్17: ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల్లో విజయం సాధించాలని శుక్రవారం నందిమేడారం శ్రీఅమరేశ్వర ఆలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పూజలు చేశారు. అమాత్యుడి పేరిట అర్చన చేయించారు. కోట్లాది నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఈశ్వర్‌పై ప్రజల ఆశీర్వాదం ఉండాలని నాయకులు అమరేశుడిని వేడుకున్నారు. అనంతరం నాయకులంతా కలిసి గ్రామంలో ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు పంపిణీ చేసి మంత్రి ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సామంతుల జానకీశంకర్, ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు పూస్కూరు జితేందర్‌రావు, మిట్ట తిరుపతి, ఎంపీటీసీ కట్ట సరోజ–స్వామి, జడ్పీ కోఆప్షన్ ఎండీ సలామొద్దీన్, విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, ఉప సర్పంచ్ కట్ట రమేష్, పీర్ మహ్మద్, గుర్రం మోహన్ రెడ్డి, ఎగ్గెల స్వామి, రాసూరి రాజ్‌కుమార్, నాడెం శ్రీనివాస్, నేతలు చిన్న లచ్చయ్య, సత్తయ్య, రాజేశం, సాగర్, భరత్, రాజేందర్, నరేశ్, నర్సింగం, మల్లేశం, రమేశ్, హరీశ్, రామస్వామి, రాజు, రాజలింగు, లింగయ్య, కొమురయ్య, రమణ, గంగయ్య, రాజయ్య, ప్రవీణ్, మల్లేశం, చంద్రశేఖర్, అరిగె రవి,కన్న భూమయ్య,శ్రీధర్, కోమల్, పోతయ్య, రాజయ్య పాల్గొన్నారు. అలాగే ధర్మారంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ–1 తుమ్మల రాంబాబు, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు బాస తిరుపతి రావు, కనకలక్ష్మి, రేణుక, ద్యాగేటి ఉదయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కారుకు ఓటేస్తేనే కార్మికులకు మనుగడ

- సీఎం కేసీఆర్‌తోనే సింగరేణి పరిరక్షణ
- వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించినం
- బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించినం
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని : కార్మికులతో మాట్లాడుతున్న రామగుడం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 17: కారు గుర్తుకు ఓటేస్తేనే సింగరేణి కార్మికుల మనుగడ సాధ్యమని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా గెలిపిస్తేనే సింగరేణి పరిరక్షణ సాధ్యమని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాలు పునరుద్ధరించిన ఘనత తెలంగాణ సర్కారుకే దక్కిందని చెప్పారు. బొగ్గుబ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడమని గుర్తుచేశారు. శుక్రవారం జీడీకే–5 ఓసీపీపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గని ఆవరణలోని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అక్కడే ఉన్న కార్మికులను పలుకరించారు. అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని మండిపడ్డారు. ఓసీపీ–4 మూతపడుతున్న పరిస్థితుల్లో కార్మికులకు ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా ఓసీపీ–5కి మార్చామన్నారు. సుమారు 20 వేల మంది కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. తన విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ సకల జనుల కాలం వేతనాలు చెల్లించారని, కరోనా టైంలో స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేశారని చెప్పారు. నాడు ముఖ్యమంత్రుల ఆపాయింట్‌మెంట్ కోసం యూనియన్ నాయకులు నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేడు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయన్నారు. కార్మికులు దేశ సరిహద్దులో కాపలా కాసే సైనికులతో సమానమని వారికి ఐటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన పార్లమెంట్ ఆమోదించలేదన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే కేంద్రం మెడలు వంచైనా కార్మికుల ఐటీ రద్దుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత యువతకు ఉద్యోగాల కల్పన కోసం రూ. 30 కోట్లతో ఐటీ పార్కు, స్పిన్నింగ్ మిల్లు స్థానంలో అంతర్గాంలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు ఇటీవల మంత్రి కేటీ ఆర్‌తో శంకుస్థాపన చేయించామన్నారు. కార్యక్రమం లో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు, వర్కింగ్ ప్రెసి డెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు గండ్ర దామో దర్, మేయర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు ఇంజపురి పులెంధర్, రాజ్‌కుమార్, మాదాసు రాంమ్మూర్తి, జాహిద్‌పాషా, కనకం శ్యాంసన్, మండ రమేశ్, మారుతి, పర్లపల్లి రవి, జేవి రాజు, వెంకటేశం, సత్యం, చెల్కలపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

# మంత్రి ఈశ్వర్‌కు రజకుల మద్దతు

- సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్

ధర్మారం,నవంబర్17: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధర్మపురి నియోజకవర్గ రజక సంఘం మద్దతు ఇస్తున్నట్లు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. రజకుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు మడేలేశ్వర స్వామి ఆలయాల నిర్మాణాలకు నిధులు కేటాయించిన నేపథ్యంలో మంత్రికి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేసినట్లు ఆయన వివరించారు. రజకుల నివాస వాడల్లో ప్రచారం చేయటానికి ప్రచార కమిటీ మండల ఇన్‌చార్జిలుగా అర్ధవెల్లి రాము ( ధర్మారం), గన్నేరువరం చందు, గంగయ్య, నరేశ్ ( వెల్గటూరు), ఓగేటి అంజయ్య, నేరెళ్ల స్వామి (ధర్మపురి), నేరెళ్ల సత్తయ్య, రాజయ్య (బుగ్గారం), శాతర్ల రాములు, నర్సయ్య (గొల్లపల్లి), పెండ్యాల మొండయ్య, అంజయ్య (పెగడపల్లి), గన్నేరువరం రాయమల్లు, శంకర్‌ను నియమించినట్లు తెలిపారు.

## నేటి నుంచి శ్రీధర్మశాస్త్ర గోశాలలో గోపూజోత్సవాలు

సుల్తానాబాద్, నవంబర్ 17 : పట్టణంలోని యాదవనగర్‌లోని శ్రీధర్మశాస్త్ర గోశాలలో నేటి నుంచి గోపూజోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గోశాల సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేశారు. శనివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, సాయంత్రం 5 గంటలకు విశేషపూజ పారాయణములు, 19న ఉదయం 8 గంటలకు ప్రాతఃకాల పూజ రుద్రాభిషేకం శ్రీకృష్ణ సహస్ర నామార్చన, 20న, సోమవారం ఉదయం 8గంటలకు గోపాలాష్టమి సందర్భంగా భక్తులచే మహాగోపూజ, పాతఃకాల పూజ అగ్నిప్రతిష్ట, పూర్ణహుతి ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయనీ తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోశాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కేంద్రంలో హిజ్రాలు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులతో ర్యాలీ నిర్వహించిన ఆర్వా**

పెద్దపల్లి టౌన్ నవంబర్ 17: ఈ నెల 30న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణ నుండి సీనియర్ సిటిజన్స్, హిజ్రాలు, వికలాంగులతో అవగాహన ర్యాలీని పచ్చ జెండా ఊపి ఆర్వా ప్రారంభిచారు. ర్వా మధుమోహన్ మాట్లాడుతూ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు తప్పాకుండా ఓటు మీ హక్కుగా భావించి ఓటు హక్కును వినియోగించుకొవాలని కోరారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్, సిడిపిఓ కవిత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ట్రాన్స్‌జెండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కామేశ్వరీ, సినియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్‌రాజు, వికలాంగుల జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సభ్యులు వినయ్‌కుమార్, తాళ్లపల్లి అంజయ్య, హిజ్రాలు పాల్గొన్నారు.




ఓటు వేయాలని హిజ్రాలు, సీనియర్ సిటిజన్స్, వికలాంగులతో అవగాహన ర్యాలీ ప్రారంభించిన పెద్దపల్లి ఆర్వా మధుమోహన్